# పెద్ద కథ

# తెర

ఆవేళ —

ముకుందం గదిలో దిగులుగా కూర్చున్నాడు. మనసంతా ఆగోలా ఐపోయింది. జరిగిన వాటినిగురించి నిజం తెలుసుకోవాలనే ఉద్దేశం అతని కోపం మింగేసింది!

ఇప్పుడతను యేడుస్తున్నాడు అవును! అతను పుట్టినప్పటినుంచీ చాలా సార్లు యేడ్చాడు నాన్న చనిపోయినప్పుడు యేడ్చాడు అమ్మ చనిపోయినప్పుడేడ్చాడు. ఇప్పుడు యేడుస్తున్నాడు!

ఆ సమయంలో అతని విచారాన్ని దూరంగా నెట్టివేయడానికి దేవుడిలా శంకరం వచ్చాడు. ముకుందం వాలకం చూసి—

"భలే బుద్ధిమంతు డివిరా! సమయం కాని సమయంలో గదిలో కూర్చుని పుట్టెడు దుఃఖాన్ని నెత్తి నేసుకోవడం మంచిధంటావా? దటీజ్ టూ బేడ్ రావెడ్దాం. హాయిగా కలల్లో తేలిపోదాం!! అన్నాడు.

"ఇప్పుడు నేనెక్కడికీ రాలేను."

"అలాఅంటే సరిపోతుందనుకున్నావా? అనుభవించడానికున్న హంగులన్నీ వదులుకుని రోగిలా వుండడం విచిత్రా ఇది. రాచిట్టీ వెడదాం! నీ స్థితిలోనే నుంటే ఏం చేసేవాడినో తెలుసా? —జామ్మంటూ ఓ అందమైన అప్సరసని పక్క నేసుకుని కులాసాగాతిరిగే వాడిని ఉద్యోగానికి రిజైన్ ఇచ్చేవాడిని. అసలు ఉద్యోగం చేయవలసిన ఖర్మ నీకేం పట్టింది? ఆస్థిపరుడివీ అదృష్ట వంతుడివీనూ."

"శంకరం! నా మనసేం బావుండ లేదురా. ఈ రోజుల్లా ఈ గదిలోనే గడిపేస్తాను. నాతో నువ్వావుండు నీకో చక్కటి కథ చెప్తాను"

"కథలు చెప్పేంతవరకూ ఎదిగావన్నమాట గూడ్! లైఫ్‌లో ఫేలవటమంటూ వుండదు నీకు. నువ్వుచాలా ఎదిగిపోయావ్. చెప్పు...చెప్పు..."

శంకరం కుర్చీలో కూర్చున్నాడు. సిగరెట్టు వెలిగించాడు. ముకుందాకొకటిచ్చాడు. అతను సిగరెట్టు వెలిగించి—

"ఈ కథలో పాత్రను నేను కాను. నా ఫ్రెండ్ రెడ్డి. అతనిదీకథ. ఈ కథ ఓ అందమైన ఆడకూతురు చుట్టూతిరిగింది ఆ తర్వాత..."

న ం ద ం రా మా రా వు

"వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్ళి చేసుకోవాలనుకున్నారు. అవుతే, వాళ్ళవాళ్ళ తల్లిదండ్రులు వొప్పుకోలేదంటావ్?"

"కాదు."

"వాళ్లు ప్రేమించుకోలేదా?"

"ప్రేమించుకున్నారు."

"మరి...? ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుందా?" విసుగ్గా అన్నడు.

"ఇదేంకాదు." ముకుందం అరచాడు.

శంకరం ఆశ్చర్యపోయి కుర్చీ ముకుందం దగ్గరకు జరుపుకుని అన్నాడు—

"చూడు బ్రదర్! ఇది ఇరవయ్యో శతాబ్దం. ఎవర్నీ నమ్మకూడదు. ఈ శతాబ్దం గడచిన తర్వాత ఎలా వుంటుందో చెప్పగలంమనం అంచేత, ఆఫ్టరాల్ ఎవరో అప్పల నరసమ్మ కోసం దిగులు పడడంవంటికి మంచిదికాదు. ఏమంటావ్?"

"శంకరం! అనవసరంగా నువ్వేదో వాగేస్తున్నావ్?"

"ఏవిటి సస్పెన్స్?" శంకరం కుర్చీలోంచి లేచాడు.

కా కి నా డ డి॥ మ్ను స బు
కో ర్టు వా రి—

**O. S. 78/69**

పిటిషనర్లు:

1. జొన్నలగెడ్డ సుబ్బలక్ష్మి
2. జొన్నలగెడ్డ కాశీ అన్నపూర్ణమ్మ

పై నెంబరున పిటిషనర్లు లేటు జొన్నలగెడ్డ సూర్యనారాయణమూర్తి గారి తాలూకు కాకినాడ కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకులో S B అకౌంటులో నిలువయున్న అసలు ఫాయిదాలు రు. 647—94 పై సలు కాకినాడ Shark Liver Oil ఫ్యాక్టరీ వారి వలన రు 105—30 లున్ను కాకినాడ జగన్నాధపురం బ్రాంచి పోస్టాఫీసు నుండి 60/లు వెరశి రు. 813—24 లు. వసూలు చేసుకొనుటకు సక్సెషన్ సర్టిఫికెట్టు యిప్పించమని పిటిషన్ దాఖలు చేశినారు అందుకు ఎవరికైననూ యెట్టి అభ్యంతరములు వున్నను కాకినాడ డిస్ట్రిక్టు మ్నుసబు కోర్టువారి యెదుట 26—11—69 తేదీ 11 గంటలకు ఖుద్దున గాని వకీలు ద్వారాగాని మనవి చేసుకోవలెను లేనియెడల మీ పరోక్షములో పిటిషన్ తీర్మానించబడును.

(Sd.) మండలీక సత్యనారాయణ
పిటిషనర్ల తా॥ అడ్వకేటు

ముకుందం అతని చేతులు పట్టుకుని ఆపి అన్నాడు—

"నెల రోజుల్లో ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకున్న రెడ్డి. ఒకానొక రాత్రి రెడ్డి సెంకండ్ షో సినిమాకెళ్ళి వొస్తుండగా రోడ్డు పక్కగా నడుచుకుంటూ ముచ్చటగా మాట్లాడుకుంటున్న జంటను చూసి ఆశ్చర్యపోయాడు. రెడ్డి క్కాబోయే భార్యా పరాయి మగాడితో...! ఆవ్యక్తి ఎవరో రెడ్డికి తెలీదు అరుణను అడిగి తెలుసుకుందామనుకున్నాడు..."

నువ్వు నన్ను మోసం చేయడానికి ఆడుతున్న నాటకం. నువ్వింత సంకుచిత్వంలో బతుకుతున్నావా? నువ్వొంట్టి అనుమానపు మనిషివి నీకు మనుషులు అర్థం కారు! అరుణ ఇలా అంటుందని అనగలేక పోయాడు అవునంటావా చిట్టిబాబూ!'' శంకరం కోపం దిగమింగి అన్నాడు.

"రెడ్డి అనుమానాన్ని పెంచుకున్నాడే కాని నిజం తెలుసుకోలేక పోయాడు ఆ తర్వాత అరుణ రెడ్డిని కలిసికూడా ఆ విషయం ప్రస్తావించలేదు! అరుణను అడగలేక మనసుని సరిపెట్టుకోలేక రెడ్డి పారిపోయాడు. ఇది పిరికితనం మాత్రం కాదు అతను నమ్ముకున్న నమ్మకం మసైందని కలవరపాటు చెందాడు ఆరాట పడ్డాడు. కుళ్ళికుళ్ళి ఏడ్చాడు. అందుకే, ఆమెకు కనిపించకుండా పారిపోయాడు!

"ముకుందం! ఇది జాలి కథ కాదు. ఆఫ్‌కోర్స్, రెడ్డి ని ఫ్రండే కావొచ్చు. అతని చర్యను సమర్థించలేను. జరిగిన దాన్ని గురించి అతను నిజం తెలుసుకోకపోవడం పెద్ద నేరం. అవునంటావా? ఆతర్వాంతంటావా...అదివేరే విషయం..."

ముకుందం రెండు నిముషాలు మౌనంగావుండి అన్నాడు—

"రెండు సంవత్సరాలు గడచిన తర్వాత రెడ్డి ఆమెను కలుసుకున్నాడు."

"ఏం జరిగింది?"

"అతను ఇదివరికటిలా మాట్లాడాలని ప్రయత్నించాడు. ఆమెందుకు అవకాశం ఇవ్వలేదు.

"ముకుందం! నీ ఫ్రండ్ కావాలని చేసుకున్న అపరాధానికి మనం మెర్సీ చూపించొద్దు అదాతని తప్పు మరింక ఈ విషయాల్ని గురించి ఆలోచించమాకు. ఆమెమీగ మనసుండి, ఆమెను చేసుకోవాలనుకుంటే - ధైర్యంవుండి ఆమెతో నిజం చెప్పమను వారం రోజుల్లో వాళ్ళిద్దరూ భార్యాభర్తలవుతారు."

"థాంక్స్ శంకరం! థాంక్స్! వాడు నీ పేరు చెప్పుకుని పచ్చగా వుంటాడు. నీమేలు మరచిపోలేడు." ముకుందం సంతోషంగా అన్నాడు.

"అవునూ! నీ ఫ్రండ్ రెడ్డేదో పుట్టెడు దుఃఖంలో వుంటే... నువ్వెందుకీ ఏడ్పుముఖం..."

ముకుందం చివరసారిగా సిగరెట్టు పీల్చి వూరుకున్నాడు.

"మాట్లాడవేంరా?"

"క్షమించరా నన్ను! రెడ్డి ఎవరో నాకు తెలీదు ఈ కథలో రెడ్డిపాత్ర నాది! ముకుందం తలొంచుకుని అన్నాడు.

శంకరం ఆశ్చర్యంగా అతన్ని చూస్తుండి పోయాడు!

శంకరం వెళ్లిపోయిన తర్వాత ముకుందం పడుకున్నాడు. అతనికి నిద్ర రావడంలేదు. గదిలో లైటు మసగ్గా వుంది అతని మనసులో అరుణ నిండుగా కనిపిస్తోంది కళ్ళల్లో నిన్నజరిగిన సంఘటన గుర్తుకొస్తోంది—

పార్కు చాలా అందంగా వుంది ఆదివారం కావటాన? జంటలు చూడముచ్చటగావున్నారు. పిల్లలు కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నారు. కొందరు తలోచోట కూర్చుని చాలా చాలా విషయాలు గురించి ముచ్చటించుకుంటున్నారు. ఆ ముచ్చటలో—ఒక మూలగా పచ్చని గడ్డిలో కూర్చుని ఆలోచిస్తున్న ఆడపిల్లను ముకుందం చూసి ఆశ్చర్యపోయాడు!

"నువ్విక్కడిలా? ఈ పూరెప్పొ మా చ్చావ్?" అన్నాడు.

(తరువాయి 20-వ పేజీలో)


# శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను, బలవంతులుగను చేయబడును మధుమేహం, కుష్టు, బొల్లి, కేన్సర్ క్షయ, సంతానము లేనివారు కూడ **శ్రీయోగిగారి** చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈచికిత్సవలన దేహములోనున్న వ్యాధులు తొలగిపోవుటయే గాక నూతన యౌవనం కలుగును వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒక రూపాయిపంపవలెను.

అడ్రసు
శ్రీ యోగాశ్రమము
పి. ఒ., పెదవాల్తేరు
విశాఖపట్నం.

# తెర

(13-వ పేజీ తరువాయి)

"చాలా రోజులైంది నేనిక్కడ ఉద్యోగం చేస్తున్నాను"

"నిజమా?"

"అవును."

"అవును నిన్ను చూసి చాలా కాలమైంది" కుతూహలంగా అన్నాడు.

"......" అరుణ తలొంచుకుంది మాట్లాడకుండా.

"నీ కోసం, నువ్వెక్కడున్నావో చాలా ప్రయత్నాలు చేశాను అరుణా. నీజాడ తెలియలేదు ఈవూళ్లో వుండి కూడా నిన్ను చూడలేక పోయాను" ఆమె ప్రక్కన కూర్చుని అన్నాడు

అరుణ కొంచెం అవతలకు జరిగింది గడ్డి పరకల్ని తుంచుతూ అన్నది——

"ఇప్పుడవన్నీ అనవసరం. వాటిని గురించి మాట్లాడుకోవడం మంచిది కాదు"

"అలా అనకు అరుణా! నేను నీ సాహచర్యం కోసం, నిన్ను నాదాన్ని చేసుకోవాలను కోవడం అన్నీ నీకు తెలుసు"

"తెలుసు తెలుసు గనుకనే అలా మాట్లాడగలుగుతున్నాను. ఇప్పుడు నేను గౌరవంగా ఉద్యోగంచేసుకుంటూ సుఖంగా బతుకుతున్న ఆడకూతుర్ని. మళ్ళీ నా మనసులో ప్రవేశించి గందరగోళ పరచకు నన్ను ప్లీజ్ ముకుందం, వెళ్లిపోండి"

"అదేనా అరుణ మన అనుబంధం?"

"అనుబంధానికి అర్థం తెలిస్తే ఆ రోజు నువ్విలా ప్రవర్తించే వాడివేనా?"

"ఎందుకలా ప్రవర్తించానో అర్థం చేసుకోగలిగావా?"

"లేదు. దానికి సమాధానం చెప్పవలసింది నువ్వు" కటువుగా అన్నది.

"చెప్తా అరుణా! చెప్తాను మన ఖరీదైనసుఖానికి అడ్డొచ్చే అమ్మానాన్న నాకెవరూ లేరు కాని... పరిస్థితుల ప్రాబల్యం, వాటి వెనుక కృత్రిమంగా కల్పించే శక్తులు. వాటి మధ్య నలిగి పోయాన్నేను" ముకుందం బాధపడుతూ అన్నాడు.

'అవును నలిగిపోయావ్! అందుకే అలా ఐపోయావ్'

'నీకు హేళనగావుంది ఇప్పుడు నీకేం చెప్పిన అర్థంకాదు. ఓరోజు నీకు అంతా చెబుతాను.' ముకుందం చొరవగా అరుణ చేతుల్ని తనలోకి తీసుకోబోయేడు అప్పుడరుణ కోపంగా అతన్ని చూసి అన్నది——

'ఒక వ్యక్తిని నమ్మకున్నాను. ఆ వ్యక్తి నావాడు. నన్ను అర్థం చేసుకున్న వాడని మురిసిపోయాను. కారణం లేకుండా పారిపోయావ్. చాలు ముకుందం! చాలు నీకథను హృదయ విదారకంగా చెప్పగలవు. గడచిన రోజులను మరచిపోదామంటావు. అవునా?'

'నువ్విలా తుంచేసినట్టు మాట్లాడితే నేనేం చెప్పగలను?'

'ముకుందం! ఇంతసేపూ నీ గురించే మాట్లాడగలిగావు గానీ నా పరిస్థితిని గురించి ఏమైనా ఆలోచించావా? నో. ఆలోచించలేక పోయావు అది నీ చేత కాలేదు కాదు కూడాను'

అరుణ గడ్డిలోంచి లేచింది. నెమ్మదిగా నడచుకుంటూ వెళ్ళిపోయింది!

• • •

పైన సన్నివేశంలో ఒక అందమైన యువతి, ఒక యువకుడూ కలుసుకుని అలా మాట్లడుకున్నారంటే దానికేదో బలమైన కారణం వుంది

వారిలా పార్కులో కలుసుకుని మాట్లాడానికి ముందు——

అరుణా, ముకుందం ఒకే ఆఫీసులో పని చేసే వారు వారిద్దరి విషయంలో కూడా — కథల్లోలానే ప్రేమించుకున్నారు. పెళ్లిచేసుకోవాలనుకున్నారు. దాదాపు పెళ్లిస్థిరపడి పోయింది ఆఫీసులో అందరికీ తెలిపోయింది ఇద్దరినీ అభినందించారు. ఇదీ కథ

వాళ్ళెలా పరిచయమయ్యారు· వాళ్లెప్పుడు ప్రేమించుకున్నారూ ఇక్కడ నేను రాయను. పరిచయాలూ, ప్రేమ పీటి గురించి చాలామంది చాలా రకాలుగా రాశారు గనుక!.

• • •

సమయం సాయంత్రం. పార్కు కొత్త పెళ్లికూతురిలా వుంది అందంగా, సిగ్గుపడుతున్నట్టుగానూ వుంది.

సర్వీ చెట్ల గుబురుదగ్గర అరుణ కూర్చునుంది ఇవేళ ఆమె మనసంతా దిగులుగావుంది ఆవేదనగావుంది.

అప్పుడక్కడికి ముకుందంవచ్చాడు.

'అరుణా! నువ్వ నాకోసమే ఎదురుచూస్తున్నట్టు కూర్చున్నావు చాలా థాంక్స్' అన్నాడు

"నేనిక్కడున్నానని నీకెలా తెలుసు?"

"నీ ఉనికి నాక్కాకపోతే మరెవరికి కావాలి?"

"ఎందుకు ముకుందం! మళ్ళీ నన్ను ప్రలోభపెడుతున్నవు?"

"ఇది నీమాటా?"

"అవును! నాబతుకులో మరోసారి నిప్పులు పోయకు ఇక్కడ నేను చాలా సుఖంగా గడుపుతున్నాను. ఒకసారి

(తరువాయి 28-వ పేజీలో)

# తెర

(20-వ పేజీ తరువాయి)

మనసు విరిగిన తర్వాత నా వెంటబడడం బాగుండలేదు ఇది నీకు న్యాయం కాదు ఖచ్చితంగా చెబుతున్నాను — ఇంకెప్పుడూ నన్ను కలుసుకోడానికి ప్రయత్నించమాకు ”

“నిన్ను నమ్ముకున్న వాడితో ఇలానే మాట్లడే ?”

“ముకుందం ! ఈ రెండు సంవత్సరాల్లో నేను చాలా తెలుసుకున్నాను. ఇప్పుడు నేను అమాయకురాలిని కాను. నువ్వు చెప్పే మాటలను నమ్మేటంతటి అవివేకురాలిని కాను. ఆడదాని పగ ఏమిటో నీకు తెలీదు. దయచేసి వెళ్ళిపోండి.”

“నన్ను అల్లరి పెడదామనుకుంటున్నావా ?”

అరుణ నవ్వింది. నవ్వి—

“అంత హీనురాలినిగాను”అన్నది.

అంతలోనే ఆమె గంభీరంగా ఐపోయి అన్నది మళ్ళీ—

“ముకుందం! ఒక నిజం చెప్పేదా? నువ్వు చేసిన మోసం నన్ను ప్రతిక్షణం వెంటాడుతోంది మానసికంగా నేను చాలా కృంగిపోయాను. ఒక విధంగా నాకు నువ్వు మేలే చేశావ్”

“నన్నింక మాటలతో బాధ పెట్టొద్దు తప్పు నాది. కాదనను కొన్ని విచిత్రమైన సంఘటనలు నన్ను తప్పు దారిని పట్టించాయి.”

“ఏవిటాయి ?”

ముకుందం మాట్లాడలేదు.

‘చెప్పు ముకుందం. ఫర్వాలేదు! నువ్వనుకునే విచిత్రమైన పనేదీ నే చేయలేదు, చెప్పు”

“నన్ను అపార్థం చేసుకోవు గదూ?”

“...............”

“ఓ రోజు రాత్రి. ఆరోజేదీ గుర్తులేదు......మనసు చిత్రమైన ఊహల్లో వుండగా రెండో ఆట సినిమాకెళ్ళాను సినిమా వొదిలిన తర్వాత బయటకొచ్చాను. ఒకపక్కగా నుంచుని వెళ్ళిపోయే జనాన్ని చూస్తున్నాను అప్పుడక్కడ నువ్వు కనిపించావు. మనం సాయంత్రం కలసినప్పుడు సినిమాకు వెడుతున్నట్లుగా నువ్వు చెప్పలేదు. ఆశ్చర్యపోయాను. అంతలో మరో యువకుడు నీ దగ్గరకొచ్చాడు. మీరిద్దరూ ఏవో మాట్లాడుకుంటూ, నవ్వుకుంటూ వెళ్ళిపోయారు ! నేను అవమానంతో, అనుమానంతో మిమ్మల్ని వెంబడించాను. అతను నీపక్కనే రాసుకుంటూ నడుస్తుంటే భరించలేకపోయాను నేనిదివరకు అతనెప్పుడూ చూడలేదు! నాకు తెలియని ఫ్రెండెవరా నీకు’ అని ఆశ్చర్యపోయాను నీ గదివరకూ మిమ్మల్ని వెంబడించాను. నువ్వు గది తాళంతీసి లోపల కెళ్ళావు. అతను నిన్ను అనుసరించాడు లోపలకు ......అక్కడనుంచి గబగబా వొచ్చేశాను నువ్వొక పెద్ద మోసకత్తెవనీ, మనుషులతో ఆడుకోవడం నీకో సరదా అని నమ్మాను ఆ మరునాటి రోజు నాక్కనిపించి కూడా నువ్వు సినిమా కెళ్ళినట్టు చెప్పలేదు ! నా అనుమానం బలపడింది. అంతే. ఆ తర్వాత కథ నీకు తెలుసు”.

అరుణ ఫకాల్న నవ్వి—

“అతనెవరో తెలుసుకున్నావా?” అన్నది.

“ముకుందం సిగ్గుపడ్డాడు.

“చాలా ఆలస్యంగా నిజాన్ని తెలుసుకున్నాను. ఈలోపలే నువ్వు అక్కడనుంచి వెళ్ళిపోయావ్ నీకోసం ప్రయత్నం చేశాను నువ్వెక్కడుంటున్నావో తెలిసింది కాదు ”

“ముకుందం! ఒక చిన్న కారణాన్ని ఆధారంగా తీసుకుని నా కలలన్నిటినీ కూల్చేశావ్. నువ్వు చూసిన ఆ మనిషెవరో నన్నడిగినా నేను చెప్పేదాన్ని నన్నడగడం నీకు చిన్నతన మనిపించింది. అభిమానం అడ్డొచ్చింది అనుమానాన్ని పెంచుకుని కనిపించకుండా తప్పించుకు తిరిగావు. నాతో సినిమాకొచ్చిన ఆ మనిషెవరో అప్పుడైనా నీకు తెలుసా ? చెప్పేదా? అతను మా పెద్దమ్మగారబ్బాయి ”

“వొప్పుకుంటున్నానరుణా!”

“అడుగుతున్నానని మరోలా అనుకోకు ! ఇప్పుడు నేను ఉద్యోగం చేసుకుంటున్నాను. ఉద్యోగంచేసే ఆడది మగవారితో ఒక్కోసారి చనువుగా మాట్లాడే అవసరం వుంటుంది రకరకాల వ్యక్తులు పరిచయమవుతూ వుంటారు వారితో మాట్లాడక తప్పదు. అటువంటి వారందరూ నీతిలేని ఆడవాళ్ళేనా?”

‘దారుణంగా మాట్లాడుతున్నావ్?’

“నిజం మాట్లాడుతున్నాను నీ అభిప్రాయం చెప్పు

“అంత నీచుడిని కాను”

“మరి జరిగేందేమిటి ?”

“అరుణా! నన్ను క్షమించు. నేనీ క్షణంలో నిన్ను పెళ్ళి చేసుకోడానికి సిద్ధంగా వున్నాను నన్ను కనికరించు”

“నేనిన్ను చేసుకోలేను ముకుందం! మన పెళ్ళయింతర్వాతనే నెవరితోనే మాట్లాడుతున్నానని నన్ననుమానించి బాధ పెడితే నా బతుక్కి గ్యారంటీ ఏమిటి ? నువ్విలా చేయవని నమ్మకం ఏమిటి ?”

[సశేషం]